# మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 169 | బుధవారం 21 మే 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-


# కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు



- కేసీఆర్‌తో హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు కూడా నోటీసులు ఇచ్చిన జస్టిస్ ఘోష్ కమిషన్
- 15 రోజుల్లో విచారణకు హాజరుకావాలని ఆదేశం..

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ వేగవంతమైంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ , మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు , ఈటల రాజేందర్‌లకు జస్టిస్ పి.సి. ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై విచారణ జరుపుతున్న ఈ కమిషన్, 15 రోజుల్లోగా విచారణకు హాజరుకావాలని ముగ్గురు నేతలను ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం సమయంలో కీలక పాత్ర పోషించిన ఈ ముగ్గురు నేతల వాంగ్మూలాలు నమోదు చేయడానికి కమిషన్ సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే, వారికి సమన్లు జారీ చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా, హరీష్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా, ఈటల రాజేందర్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో, ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాల్లో వీరి పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని, నాణ్యతలేని పనులు చేపట్టారని, అంచనాలను పెంచి అవినీతికి పాల్పడ్డారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై విచారణ జరిపేందుకు ప్రభుత్వం జస్టిస్ పి.సి. ఘోష్ నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. ఈ విచారణలో భాగంగా, కమిషన్ ఇప్పటికే అనేక మంది అధికారులను, ఇంజనీర్లను విచారించింది. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన డాక్యుమెంట్లు, ఫైళ్లను పరిశీలిస్తోంది. ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రులకు నోటీసులు జారీ చేయడం ఈ విచారణలో కీలక మలుపుగా పరిగణిస్తున్నారు.




## సీఎం రేవంత్ రెడ్డితో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ అయ్యారు. చెన్నైలోని రష్యా కాన్సుల్ జనరల్ వలెరీ ఖుజ్కవ్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మావోయిస్టులు మీదున్న కోపం ఉగ్రవాదుల మీద లేదేంటి?..


**- సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని**




కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పై సీపీఐ తెలంగాణ కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ కగార్ పేరుతో ఎంత మంది మావోయిస్టులను చంపారు, చంపుతున్నారు.. అసలు మావోయిస్టుల విషయంలో కేంద్రం పాలసీ ఏంటో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌పై శ్వేత పత్రం విడుదల చేయాలని అడిగారు.

## మంత్రులు అందాలభామల వెనుక తిరుగుతున్నారు

**నారాయణ**




తెలంగాణ, హైదరాబాద్ నగరం అంతా అందాల భామల చుట్టే తిరుగుతోందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన హైదరాబాద్‌లో స్టేట్ పార్టీ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడారు. అందాల భామల వెనుక అధికారులు, మంత్రులంతా సొల్లు కార్చుకుంటూ తిరుగుతున్నారని హాట్ కామెంట్స్ చేశారు.

## దివ్యాంగులకు శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం..




దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గతంలో ఒకరు దివ్యాంగులు మరొకరు సాధారణ వ్యక్తి పెళ్లి చేసుకుంటేనే రూ. లక్ష ప్రోత్సాహకం లభించేది. ఇద్దరు దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే వర్తించేది కాదు. ఈ సమస్య దశాబ్దాల కాలంగా వస్తూ ఉండగా తాజాగా మంత్రి సీతక్క చొరవతో దీనికి చెక్ పడింది.

# ఇది కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్..

**– ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**




తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నుంచి నోటీసులు జారీ అయిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ నోటీసులను ఖండిస్తూ ఆమె తన అధికారిక సోషల్ మీడియా ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు.

ఈ సందర్భంగా ఆమె, ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ కి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు .. కాంగ్రెస్ కమిషన్ అని మరోసారి తేటతెల్లమైందని అన్నారు. కాళేశ్వరం ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించిన బృహత్ ప్రాజెక్టు. తెలంగాణ ప్రజల తరతరాల దాహార్తిని తీర్చడానికి, తెలంగాణ పొలాల్లోకి గోదావరి నీళ్లను గళగళా తరలించడానికి కట్టిన ప్రాజెక్టు. తాను కలలు గన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ గారు కట్టిన ప్రాజెక్టే కాళేశ్వరం అంటూ తెలిపారు.




# పెద్దల చట్టం ధరణి పేదల చట్టం భూ భారతి

**– మంత్రి పొంగులేటి**

గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి పెద్దల చట్టంగా పని చేసిందని.. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక భూ భారతీ ద్వారా పేదల చట్టం తెచ్చి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పైలట్ ప్రాజెక్టులో భాగంగా భూ భారతి చట్టం-2025పై నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు మంత్రి పొంగులేటి రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పెద్దలు స్వార్థ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేశారన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామన్నారు.

# తెలంగాణ రైజింగ్ అంటూనే అంగన్వాడీల జీతాలు తగ్గించడం అన్యాయం

## హరీశ్‌రావు

- సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు బహిరంగ లేఖ
- గ్రామీణ మహిళల జీవనాధారంపై దెబ్బ

**జనవరి 2024 నుండి పూర్తి జీతాలు చెల్లించండి**




మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదు.. వారికి నిజమైన గౌరవం కావాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం మినీ అంగన్వాడీల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారని, వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారని తెలిపారు.మినీ అంగన్వాడీల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసిందన్నారు.

## నేటి మాట

ప్రణాళికతో వున్న తెలివితక్కువ వాడు ఏ ప్రణాళికా లేని అతి తెలివైన వాడిని కూడా ఓడించగలడు.



- వారెన్ బఫెట్

# మాకు టైం వస్తుంది.. అన్యాయం చేసినవారికి సినిమా చూపిస్తాం..!




అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి.. కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి.. అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమైన జగన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి సర్కార్, అధికారులు, పోలీసులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది.. కానీ, కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు.. కేసులకు, జైళ్లకూ భయపడకూడదు.. అలా అయితేనే రాజకీయాలు చేయగలం.. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు అలా ఉన్నాయి అని ఫైర్ అయ్యారు.

ఇక, చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీచేస్తున్నాడని దుయ్యబట్టారు వైఎస్ జగన్.. తిరువూరులో సంఖ్యాబలం లేని చోటకూడా టీడీపీ పోటీకి ప్రయత్నంచేస్తోందని అన్నారు .

# రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నాం: సీఎం చంద్రబాబు




రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్‌లో రైతాంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. కేబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై చర్చ జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు సీఎంకు వివరించారు.

## అందాల భామల వెనుక మంత్రులు సొల్లు కార్చుకుంటూ తిరుగుతున్నారు: నారాయణ

తెలంగాణ, హైదరాబాద్ నగరం అంతా అందాల భామల చుట్టే తిరుగుతోందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన హైదరాబాద్‌లో స్టేట్ పార్టీ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడారు. అందాల భామల వెనుక అధికారులు, మంత్రులంతా సొల్లు కార్చుకుంటూ తిరుగుతున్నారని హాట్ కామెంట్స్ చేశారు. కార్పొరేట్ కంపెనీకి అమ్ముడు పోయారని, సిగ్గుండాలి కొంచమైనా అని విమర్శించారు. ప్రభుత్వం ఉద్యోగుల జీతాలు పెంచరు కానీ.. అందాల భామల కోసం కోట్లల్లో ఖర్చు పెట్టేది సొల్లు కార్చుకోవడానికా? అని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. దేశానికి మోడీ ప్రధానినా..? ట్రంప్ ప్రధానినా..? అనేది ప్రజలు చర్చించుకుంటున్నారని అన్నారు. ఇష్టం ఉన్న లేకున్న దేశ ప్రధాని మోడీనే అని, కానీ ఆయన ప్రధానిలా ప్రవర్తించడం లేదని నారాయణ విమర్శించారు. దేశానికి ట్రంప్ డీ ఫ్యాక్టో ప్రధానిగా ఉన్నారని మోడీ డీ యాక్టివ్ ప్రధానిగా ఉన్నారని అలా ఉండటం దురదృష్టకరమన్నారు.

టెర్రరిస్టులను అడ్డం పెట్టి మోడీ సొంత రాజకీయాలు

తల్లిదండ్రులు కష్టపడి భవిష్యత్ కోసం పిల్లలను విదేశాలకు పంపిస్తున్నారని, విదేశాల నుంచి పిల్లలు పంపించే డబ్బుపైన కూడా 5 శాతం టాక్సీల పేరుతో దోచుకుంటున్నారని ఆరోపించారు. భారత్ పై అమెరికా పైశాచికానందం పొందుతుందన్నారు. ఇలాంటి అమెరికా విధానాన్ని మోడీ ఎందుకు వ్యతిరేకించడం లేదని ప్రశ్నించారు. ట్రంప్ యుద్ధం ఆపమంటే ఆపుతారు, కానీ అమెరికా ఆడుతున్న దోపిడీ పైశాచికత్వాన్ని ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు? అని నిలదీశారు. టెర్రరిస్టులను అడ్డం పెట్టుకొని మోడీ సొంత రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇదేనా మీ దేశ భక్తి..? టెర్రరిస్టులకు వ్యతిరేకంగా దేశం మొత్తం అన్ కండిషనల్‌గా మద్దతు తెలిపితే.. మోడీ మాత్రం ట్రంప్‌కు జై కొట్టి, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారని అన్నారు.

## మావోయిస్టులు మీదున్న కోపం ఉగ్రవాదుల మీద లేదేంటి?.. సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పై సీపీఐ తెలంగాణ కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ కగార్ పేరుతో ఎంత మంది మావోయిస్టులను చంపారు, చంపుతున్నారు.. అసలు మావోయిస్టుల విషయంలో కేంద్రం పాలసీ ఏంటో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్‌పై శ్వేత పత్రం విడుదల చేయాలని అడిగారు. కేంద్ర బలగాలతో రాష్ట్ర పోలీసులు ఆపరేషన్ కగార్‌లో పాల్గొన్నారు. ఆపరేషన్ కగార్‌పై రాష్ట్ర ప్రభుత్వ విధానం కూడా స్పష్టం చేయాలని కోరారు. కేంద్రానికి మావోయిస్టులు మీద ఉన్న కోపం, కసి ఉగ్రవాదుల మీద లేదని విమర్శించారు.

మావోయిస్టులతో చర్చలు జరపాలని దేశమంతా గగ్గోలు పెడుతున్నా.. ఎందుకు చర్చలు జరపడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులు ఈ దేశ పౌరులు కాదా? అని ప్రశ్నించారు. కేంద్రం ఉగ్రవాదుల కంటే మావోయిస్టులు అత్యంత ప్రమాదకరమని భావిస్తోందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతుంది. కొత్త సంక్షేమ పథకాల వల్ల ఎంతో కొంత ప్రయోజనం చేకూరుతుంది.. కానీ పాత సంక్షేమ పథకాల పరిస్థితి ఏమిటని అడిగారు. పాత సంక్షేమ పథకాలు అరకొర అమలు చేయడం వల్ల ప్రజల్లో గందరగోళ పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. నన్ను కోసినా డబ్బులు లేవన్న ముఖ్యమంత్రి కొత్త పథకాలు ఎందుకు ప్రవేశ పెడుతున్నారని అడిగారు. కొత్త పథకాలకు డబ్బులు ఎక్కడి నుంచి తెచ్చి పెడతారని ప్రశ్నించారు.

గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల ఈ ప్రభుత్వం ఎట్లా బయట పడుతుందో ప్రజలకు స్పష్టం చేయాలి. కొత్త రేషన్ కార్డులను త్వరితగతిన ఇవ్వాలి. ఎల్ఆర్ఎస్‌ను పూర్తి చేయాలి. బీజేపీ, బీఆర్ఎస్‌కు తాము వ్యతిరేకం.. వాళ్లు అధికారంలోకి రావాలని కోరుకోము అని కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పుల సుడిగుండాన్ని సృష్టించిందే బీఆర్ఎస్ అని కుండబద్దలు కొట్టారు. కేంద్రం రాష్ట్రాన్ని బిచ్చమెత్తూకునేలా చేసింది. కేంద్రం తండ్రి పాత్ర పోషించాలి. అమరావతికి గతంలో పిడికెడు మట్టి, చెంబు నీళ్ళు ఇచ్చి మోసం చేసింది. ఇప్పుడు ఏదో కొంత సహాయం చేస్తుంది. అదే విధంగా తెలంగాణకు కూడా సాయం చేయాలని డిమాండ్ చేశారు. అందుకు ఇక్కడున్న కేంద్ర మంత్రులు చొరవ తీసుకోవాలని హితవు పలికారు.

## పెద్దల చట్టం ధరణి, పేదల చట్టం భూ భారతి : మంత్రి పొంగులేటి

భవిష్యత్తులో ఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండేలా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందన్నారు గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చి మూడేళ్లు గడిచినా రూల్స్ తీసుకుని రాలేదని, తమ ప్రభుత్వం భూ భారతి చట్టం రూల్స్ ప్రవేశపెట్టిందని, ఈ నిబంధనల ప్రకారం సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయన్నారు. పెండింగ్ ఉన్న సాధా బైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. గత ప్రభుత్వం సాదా బైనమా దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ధరణి చట్టంలో సాదా బైనమా గురించి అసలు పెట్టలేదన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని, ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని జూన్ 2 నాటికి నియమిస్తామని తెలిపారు. భూ సరిహద్దులతోపాటు- భూమి కొలతలు పూర్తిగా ఉండేలా రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొని వచ్చామన్నారు.

ఐటీ- పరిశ్రమలు శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గతంలో సాగు నీరు కోసం రైతులు పడే ఇబ్బందులకు ప్రతి రోజూ ముందు ఉండి పోరాటం చేసిన నాయకులు నేడు ప్రజాప్రతినిధిగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఎస్సారెస్పీ డీ- 83, డీ- 86 కాల్వల కింద పూర్తి స్థాయి చివరి ఆయకట్టు- వరకు సాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించారన్నారు. సుల్తానాబాద్, పెద్దపల్లి బైపాస్ రోడ్డు పనులు -టె-ండర్లు పూర్తవుతున్నాయని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఎమ్మెల్యే పని చేస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చెస్తున్నామన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 57 వేల ఖాళీలను సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం భర్తి చేసిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ధరణి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ భూ సమస్యలు శాశ్వత పరిష్కారం చేసే దిశగా అంబేద్కర్ జయంతి నాడు ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ప్రారంభించిందని, ఈ చట్టంపై సందేహాల నివృత్తి కోసం మండల కేంద్రాలలో అవగాహన సమావేశాలు విజయవంతంగా నిర్వహించామన్నారు. ఎలిగేడు మండలాన్ని పైలట్‌గా ఎంపిక చేసి రెవెన్యూ సరస్సు నిర్వహిస్తున్నామని, తహసిల్దార్ నేతృత్వంలో 2 బృందాలను ఏర్పాటు చేసి గ్రామాలలో భూ సమస్యలపై ఇప్పటి వరకు 11 గ్రామాలలో దాదాపు 1000 దరఖాస్తులు స్వీకరించి 132 దరఖాస్తులు పరిష్కరించామన్నారు.

ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, వాటి పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొని వచ్చిందన్నారు. గతంలో ధాన్యం కొనుగోలు పేరుతో రైతులకు చాలా నష్టం జరిగిందని, నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంవత్సరానికి దాదాపు కోటి మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మాట్లాడుతూ.. మంత్రులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం దిశగా ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తున్నారని తెలిపారు. రామగుండం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు- చేయాలని, నగరానికి అదనంగా మరో తహసిల్దార్ కార్యాలయం మంజూరు చేయాలని, అంతర్గాం కాందిశీకులు సమస్య పరిష్కారం చేయాలని, జెన్కో సింగరేణి తరపున గతంలో 18 వేల పట్టాలు పంపిణీ చేశామని , మరో 17 వేల పట్టాలు పండింగ్ లో ఉన్నాయని , వీటి పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన 150 మంది లబ్ధిదారులకు మంత్రుల చేతుల మీదుగా మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.

## తెలంగాణ రైజింగ్ పేరుతో అంగన్వాడీల జీతాలు తగ్గించడం అన్యాయం - హరీశ్‌రావు

మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదు.. వారికి నిజమైన గౌరవం కావాలని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం మినీ అంగన్వాడీల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారని, వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారని తెలిపారు.

మినీ అంగన్వాడీల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసిందన్నారు. అయితే ఎన్నికల కోడ్ కారణంగా ఈ ఉత్తర్వులు అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా సీతక్క ప్రమాణ స్వీకారం చేసి మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేశారని గుర్తుకు చేశారు.

2023 డిసెంబర్ 15న ఇదే విషయంపై జీవో కూడా జారీ చేశారని తెలిపారు. కానీ, అది గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో, దాన్నే కాపీ కొట్టి కొత్తగా ప్రచారం కోసం విడుదల చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారని విమర్శించారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు అంగన్వాడీ పే గ్రేడ్‌లో రూ.13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మినీ అంగన్వాడీ జీతం రూ.7,800కి తగ్గించి, 2025 ఏప్రిల్ వరకు అదే జీతం చెల్లించిందని వివరించారు.ఈ విధంగా మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గత ఏడాదిగా పాత జీతానికే పని చేపించుకున్నారని ఆరోపించారు. జీతాన్ని 13,650 రూపాయల నుంచి తిరిగి 7,800కి తగ్గించడం దారుణమన్నారు. పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమో అని అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొట్టిందని ఆరోపించారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారిని ఎందుకు ఇవ్వడం లేదు? అని ప్రశ్నించారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలని, మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఇది కాళేశ్వరం కమిషన్ కాదు, కాంగ్రెస్ కమిషన్..

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నుంచి నోటీసులు జారీ అయిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ నోటీసులను ఖండిస్తూ ఆమె తన అధికారిక సోషల్ మీడియా ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు.

ఈ సందర్భంగా ఆమె, ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ కి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అని మరోసారి తేటతెల్లమైందని అన్నారు. కాళేశ్వరం ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించిన బృహత్ ప్రాజెక్టు. తెలంగాణ ప్రజల తరతరాల దాహార్తిని తీర్చడానికి, తెలంగాణ పొలాల్లోకి గోదావరి నీళ్లను గళగళా తరలించడానికి కట్టిన ప్రాజెక్టు. తాను కలలు గన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ గారు కట్టిన ప్రాజెక్టే కాళేశ్వరం అంటూ తెలిపారు.

ఇది రాజకీయ కక్షతో, కుట్రతో ఇచ్చిన ఈ నోటీసులు, వేసిన కమిషన్లు కాలక్రమంలో తప్పకుండా న్యాయాన్ని గెలిపిస్తాయి. నిజాలన్నీ బయటకు వస్తాయని, రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునాట్లు ఆమె రాసుకొచ్చారు. చూడాలి మరి నేడు జారీ అయినా నోటీసులకు ఎలాంటి సమాధానాలు ఇవ్వబోతున్నారో నాయకులు.

## మాకు టైం వస్తుంది.. అన్యాయం చేసినవారికి సినిమా చూపిస్తాం..!

అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి.. కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి.. అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమైన జగన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి సర్కార్, అధికారులు, పోలీసులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది.. కానీ, కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు.. కేసులకు, జైళ్లకూ భయపడకూడదు.. అలా అయితేనే రాజకీయాలు చేయగలం.. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు అలా ఉన్నాయి అని ఫైర్ అయ్యారు.

ఇక, చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీచేస్తున్నాడని దుయ్యబట్టారు వైఎస్ జగన్.. తిరువూరులో సంఖ్యాబలం లేని చోటకూడా టీడీపీ పోటీకి ప్రయత్నంచేస్తోంది.. మెజార్టీ వైసీపీ ఉందంటే ఎన్నికను ఆపుతున్నారు.. పోలీసులు.. వైసీపీ వాళ్లని అరెస్టు చేస్తున్నారు. టీడీపీ వాళ్లని రోడ్డుపై విడిచిపెడుతున్నారు.. కానీ, రేపు కచ్చితంగా వైసీపీకి కార్యకర్తే నంబర్ వన్ అని పేర్కొన్నారు.. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి.. కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి.. మనకూ టైం వస్తుంది.. అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం.. రిటైర్డ్ అయిన వారిని కూడా లాక్కుని వస్తాం.. దేశం విడిచిపెట్టి వెళ్లినా సరే రప్పిస్తాం.. అన్యాయాలు చేసిన ఒక్కొక్కరికి సినిమాలు చూపిస్తాం అని హెచ్చరించారు .

చంద్రబాబు నాటిని విత్తనాలు.. కచ్చితంగా ఈ పరిస్థితులకు దారితీస్తాయి.. మహిళలు అని చూడకుండా నెలలతరబడి జైళ్లలో పెడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు వైఎస్ జగన్.. ఒక కేసులో బెయిల్ వస్తుంది, అది రాగానే మరో కేసు పెడుతున్నారు.. ఇలా కేసులు మీదు కేసులు పెడుతున్నారు.. వల్లభనేని వంశీ విషయంలో ఇలాగే చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. దళితుడైన నందిగం సురేష్ విషయంలోనే ఇలాగే దారుణాలు చేస్తున్నారు.. సుమారు నెలన్నరకుపైగా జైల్లో ఉండి బయటకు వచ్చిన తర్వాత ఇప్పుడు మళ్లీ కేసుపెట్టి జైల్లో వేశారు అంటూ మండిపడ్డారు.

## రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నాం: సీఎం చంద్రబాబు

రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్‌లో రైతాంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. కేబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై చర్చ జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు సీఎంకు వివరించారు.

అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం పడినట్లు అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు వివరించారు. రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షించనుంది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని సీఎం చెప్పారు.

## దివ్యాంగులకు శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం.. దశాబ్దాల సమస్యకు చెక్ పెడుతూ జీవో

దివ్యాంగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గతంలో ఒకరు దివ్యాంగులు మరొకరు సాధారణ వ్యక్తి పెళ్లి చేసుకుంటేనే రూ. లక్ష ప్రోత్సాహకం లభించేది. ఇద్దరు దివ్యాంగులు పెళ్లి చేసుకుంటే వర్తించేది కాదు. ఈ సమస్య దశాబ్దాల కాలంగా వస్తూ ఉండగా తాజాగా మంత్రి సీతక్క చొరవతో దీనికి చెక్ పడింది.

ఇద్దరికీ ప్రోత్సాహకం అందేలా కాంగ్రెస్ సర్కార్ జీవో జారీ చేసింది. ఇక నుంచి ఇద్దరు దివ్యంగులు వివాహం చేసుకుంటే రూ. లక్ష ఆర్థిక సహాయం వర్తింపజేయాలని పేర్కొన్నది. ఈ మేరకు ఇవాళ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ ఆదేశాలు జారీ చేశారు.

## రేవంత్ రెడ్డి పాలన తుగ్లక్ పాలన కన్నా దారుణం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

రేవంత్ రెడ్డి పాలన తుగ్లక్ పాలన కన్నా దారుణంగా తయారైందని చెప్పడానికి నేటి సంక్షేమ గురుకులాల పనితీరు చూస్తే అర్థమైతుందని బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రతిభా పాఠశాలలకు ప్రవేశ పరీక్షను రద్దు చేయడం, కొన్ని ఒకేషనల్ కోర్సులు ఎత్తి వేయడం, వందలాది మంది పేద ఎస్సీ వర్గాలకు చెందిన ఉద్యోగులను కక్షగట్టి తీసివేయడం, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గౌలిదొడ్డి, అలుగునూరు ప్రతిభా పాఠశాల అడ్మిషన్లు గందరగోళంగా మారడం, సమ్మర్ కోచింగు క్యాంపులను పూర్తిగా ఎత్తివేయడం చూస్తుంటే రేవంత్ రెడ్డికి పేదలంటే ఎంత చులకన భావం ఉందో ఇట్టే తెలిసిపోతుందని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.

తాము చేసిందే కరక్టు అని సమర్థించుకోవడానికి అధికారులతో రాజకీయ ఉపన్యాసాలు కూడా ఇప్పిస్తున్నారు మన సీఎం గారు! ఇంత జరుగుతున్నా ఏ ఒక్క ఎస్సీ-ఎస్టీ ఎమ్మెల్యే/ఎమ్మెల్సీ నోరు మెదపకపోవడం మన దురదృష్టం. కేసీఆర్ పాలనలో అసెంబ్లీలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలు/ఎమ్మెల్సీలు కమిటీలుగా ఏర్పడి రెగ్యులర్‌గా విద్యా సంస్థల పనితీరును సమీక్షించే వారు. ఇప్పుడు ఆ సంప్రదాయం కనుమరుగైంది. సంక్షేమ రంగాలకు మంత్రులు లేరు! మళ్లీ మా బిడ్డలు బర్రెలు గొర్రెలే కాయడం, మళ్లీ ఇళ్లలో పాచి పనులు చేయడం లాంటివి మాత్రమే చేయాలన్న మాట అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ అయ్యారు. చెన్నైలోని రష్యా కాన్సుల్ జనరల్ వలెరీ ఖుజ్కవ్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రష్యా కాన్సుల్ జనరల్‌కు శాలువ కప్పి సత్కరించారు. అనంతరం కీలక అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది.

ఇదిలా ఉండగా.. వికారాబాద్ జిల్లా రంగాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స, తక్షణ సహాయక చర్యలను అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ఇవాళ ఒక ప్రకటనలో సానుభూతి తెలియజేశారు. కాగా, వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలం రంగాపూర్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న వారిలో నలుగురు మృతి చెందగా.. 20 మందికి పైగా తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులు పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

## విచారణ కమిషన్ శీలాన్ని శంకించవలసిన పనిలేదు.. ఎమ్మెల్సీ కీలక వ్యాఖ్యలు..!




తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జరుగుతున్న వివాదాల నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం లో తప్పులు జరిగాయనే కారణంతోనే కమిషన్ కొంత సమయం తీసుకుని నివేదిక రూపొందించిందని ఆయన అన్నారు. రాజకీయ కక్షతో కాదు, కేవలం అవినీతి చెందిన బాధ్యులను వెలికితీసే ఉద్దేశంతోనే విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేసే పార్టీ కాంగ్రెస్‌లో వివక్షకు అవకాశం లేదు. వివేక్, వంశీలపై ఎలాంటి వివక్ష లేదని పేర్కొన్నారు.

కాళేశ్వరం విచారణలో కేసీఆర్, ఈటెల, హరీష్ రావులపై ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడం ముఖ్యమైన పరిణామంగా అభివర్ణించారు. వారు తప్పు చేయలేదంటే వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏంటీ? అని ప్రశ్నించారు. కాళేశ్వరంలో తప్పు జరిగిన విషయాన్ని కమిషన్ తేల్చిందని తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. విచారణ కమిషన్ శీలాన్ని శంకించాల్సిన అవసరం లేదు.. సాంకేతిక సమాచారం కోసం ఆలస్యం జరిగిందని అన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే, శిక్ష తప్పదని.. కేసీఆర్ అమెరికా పారిపోవాలని చూస్తున్నట్టున్నారని వ్యాఖ్యానించారు. అలాంటి పని చేయొద్దని, ప్రభాకర్ రావు వెళ్లినట్టు మీరు పోకండని హెచ్చరించారు. అలాగే కాళేశ్వరం నీటిని లిఫ్ట్ చేయడానికి కాదు, క్యాష్ లిఫ్టింగ్ చేయడానికే వాడుకున్నారు. తెలంగాణను దొంగల దొడ్డిగా మార్చారు అంటూ మండిపడ్డారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో ఒక్క పిల్లర్ అయినా కూలిందా? కానీ కన్నెపల్లె పంపు హౌస్ ఎందుకు మునిగింది? అని నిలదీశారు.

మరోవైపు ఈటెలపై కూడా సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. ఈటెలను బీజేపీలోకి కావాలనే పంపించారా కేసీఆర్? బీఆర్ఎస్ లో అక్రమాలు చేసిన తర్వాతే ఆయన పార్టీ మారారన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పుడు సీల్డ్ కవర్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. అలాగే కిషన్ రెడ్డి లాంటి బానిసలతోనే దేశానికి నష్టం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసారు. దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్ల పట్ల బీజేపీకి విధానం లేదని, రాహుల్ గాంధీ మీద మాట్లాడే అర్హత బీజేపీ నేతలకు లేదని ఆయన అన్నారు. బీజేపీ నేతలు ఎవరైనా దేశ స్వాతంత్రంలో పాల్గొన్నారా..? అంటూ ప్రశ్నించారు. పాకిస్తాన్ కు సమాచారం ఇచ్చిన కేంద్ర మంత్రి దేశ ద్రోహి కాదా..? కిషన్ రెడ్డి నల్లి కుట్ల లెక్క ఉంటాడని ఘాటు వ్యాఖ్యలు చేసారు. బీజేపీ కాదు.. బూతు జనతా పార్టీ, నీఛాతి నీచమైన బాషా.. సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని ఆయన అన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన హరీశ్‌రావు



సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు కలిశారు. కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. జూన్ 5న విచారణకు రావాలని కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులిచ్చింది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ చేస్తోంది. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారికి కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది.

మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పాటైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీకంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది.

## ఆరు గ్యారెంటీల అమలుపై లేని శ్రద్ధ, అందాల పోటీలపై ఎందుకో

### హామీల అమలుకై ఎదిరిచూస్తున్న ప్రజలకు సమాధానం చెప్పాలి - సిపిఎం




మోత్కూర్,20 మే (క్రాంతి న్యూస్):ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై లేని శ్రద్ధ, రాష్ట్ర ప్రభుత్వానికి అందాల పోటీలపై ఎందుకో ప్రజలకు సమాధానం చెప్పాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం రోజున మోత్కూర్ లో జరిగిన సిపిఎం పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పేరుతో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైనదని విమర్శించ్చారు. రేషన్ కార్డులు, పాత పెంక్షన్ల పెంపు, కొత్త పెంక్షన్ అమలు, ఇందిరమ్మ ఇండ్లు, 500 లకే గ్యాస్, లాంటి సంక్షేమ పథకాల అమలు కోసం ప్రజలు ఎదిరిచుస్తున్నారని కాని , ప్రభుత్వం పెంక్షంన్ల పెంపు, కొత్త పెంక్షన్ల మంజూరు, రేషన్ కార్డుల ఊసే ఎత్తడం లేదని, ఇండ్లు లేని నిరుపేదలదరికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఊరికి కొన్ని మాత్రమే ప్రకటించిందని, మహాలక్ష్మి పథకం ద్వారా 500 గ్యాస్ అమలు చాలా మందికి అందడం లేదని అన్నారు. రైతు రుణమాఫి, రైతుబందు ఇంకా కొంతమంది రైతుల ఖాతల్లో జమ కాలేదని, గత పెండింగ్ బిల్లులు చెల్లించాలని తాజా మాజీ సర్పంచులు, ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు ఇవ్వాలని కార్మికులు, సకాలంలో వేతనాలు చెల్లించాలని ఉద్యోగులు, పోరాడుతున్న ఈ పరిస్థితిలో, రాష్ట్రంలో ఖాజానా కాళీగా ఉందని, ఎక్కడ అప్పుపుట్టడం లేదని, హామీలు అమలు చేయడంలో సమస్యలు పరిష్కరించడంలో ఇబ్బందులు ఉన్నాయని చెపుతున్న ప్రభుత్వం, కోట్లు ఖర్చుపెట్టి అందాల పోటీలు ఎలా నిర్వహిస్తుందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, సైదులు, విజయందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ ను రద్దు చేయాలి

### సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన




మోత్కూర్,20 మే (క్రాంతి న్యూస్):కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రూపొందించిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ మోత్కూర్ స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కూరేళ్ల నరసింహ గారు పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందని, కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమల్లోకి తెస్తుందని, 12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని, కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగంగా మార్చడం ,

స్కీం వర్కర్స్ ని కార్మికులు గా గుర్తించకుండా వెట్టి చాకిరి చేసే విధంగా లేబర్ కోడ్ లు రూపొందించారని దీనివలన రాబోయే రోజులలో కార్మికులు కట్టు బానిసలుగా మిగిలిపోతారని వెంటనే ఈ నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అప్పటిదాకా ఆందోళనలు కొనసాగిస్తామని, కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని తమ హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో సి.ఐ.టి.యు మండల కన్వీనర్ సామ శ్రీనివాస్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు ఎస్ కే శీను గారు,ఉపాధ్యక్షులు కందుకూరి నరసింహ గారు ,సహాయ కార్యదర్శి చామాకూరి వెంకన్న గారు, కూరెళ్ళ కృష్ణ గారు ,కూరెళ్ళ రోశయ్య గారు, సెంట్రింగ్ సంఘం నుండి ఉపాధ్యక్షులు జంగ సైదులు గారు, ఆంజనేయులు ,ఆటో ట్రాలీ అధ్యక్షులు రాంపాక పరశురాములు గారు,అన్నెపు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

## వాల్టా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి: సీతక్క



హైదరాబాద్ ,20 మే (క్రాంతి న్యూస్):పర్యావరణ హితంలో ప్రజల అభివృద్ధి కోణంలో వాల్టా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం సచివాలయంలోని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొట్టమొదటి సారిగా వాల్టా రాష్ట్రస్థాయి అథారిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వాల్టా అథారిటీలను నియమించాలన్నారు. సహజ వనరులను దుర్వినియోగం చేయకుండా, అవసరం మేరకే వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. వాల్టా చట్టం పై వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ప్రజల భాగస్వామ్యాన్ని విస్తృతంగా పెంచాలన్నారు.

ఎంపీలు ఎమ్మెల్యేలు స్థానిక అధికారులతో కమిటీలు వేసి సమావేశాలు పెట్టాలన్నారు. భవిష్యత్ తరాల కోసం పర్యావరణహితం కోసం వాల్టా చట్టాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. వాల్టా రాష్ట్రస్థాయి అథారిటీ మొదటి సమావేశంలో జిల్లాస్థాయి, డివిజనల్ స్థాయి, మండల స్థాయి వాల్టా అథారిటీల ఏర్పాటు, భూగర్భ జలాలు ప్రమాదకరస్థాయిలో తగ్గుతున్న గ్రామాల్లో, పట్టణాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి, వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల నిర్మాణంను తప్పనిసరి చేయాలి, వాల్టానిధి ఏర్పాటు చేయాలని క్యాబినెట్ కు సిఫార్సు, గ్రామాల వారీగా నీటి వనరులు, బోర్లు, బావుల సమాచార సేకరణ, వాల్టా యాక్ట్ అమలు ను హైడ్రాకూ వర్తింపు వంటి అంశాలపై చేసిన తీర్మానాలు చేశారు.

ఎక్స్?అఫిషియో సభ్యులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కార్యదర్శి లోకేష్ కుమార్, డైరెక్టర్ సృజన, స్పెషల్ కమిషనర్ షఫీ ఉల్లా, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్, ప్రముఖ పర్యావరణ వేత్త దుశ్చర్ల సత్యనారాయణ, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. పదేళ్లుగా విస్మరించిన వాల్టా అథారిటీ సమావేశాన్ని నిర్వహించిన ప్రభుత్వాన్ని పలు శాఖల అధికారులు, ప్రొఫెసర్లు శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు పర్యావరణ కార్యకర్తలు అభినందించారు. వాల్టా రాష్ట్రస్థాయి సమావేశానికి హాజరై వాల్టా పటిష్టత కోసం సూచనలు చేసిన ఓయూఇ సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజశేఖర్, ఓయూ జియాలజీ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి, సాయిల్ సైన్సెస్ సైంటిస్ట్ ఎం ఉమాదేవి, జలసాధన సమితి అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ, పర్యావరణ కార్యకర్తలు దైద వెంకన్న, గుండేటి యోగేశ్వర్, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ, హైడ్రాలజీ, గ్రౌండ్ వాటర్, అటవీ పర్యావరణ శాఖ ప్రతినిధులకు మంత్రి సీతక్క ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## మోత్కూర్ మండల నూతన ఎమ్మార్వోగా పి.జ్యోతి బాధ్యతలు స్వీకరించారు.



మోత్కూర్ ,20 మే (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ తహశీల్దార్ పి.జ్యోతి మంగళవారం ఇన్చార్జ్ తహశీల్దార్ ఉపేందర్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు తహసీల్దార్ గా పని చేసిన ఆమె బదిలీ పై మోత్కూరు మండల నూతన ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు,ఎలాంటి సమస్యలు ఉన్న దళారును ఆశ్రయించవద్దని, నేరుగా తనను సంప్రదించాలని జ్యోతి కోరారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది మత్స్యగిరి, లక్ష్మారెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ సివిల్ జడ్జి ప్రసవం.. మంత్రి దామోదర అభినందన



రాజన్న సిరిసిల్ల,20 మే (క్రాంతి న్యూస్):రాజన్న సిరిసిల్ల జిల్లాలో జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న జ్యోతిర్మయి వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించారు. పండంటి మగ బిడ్డకు మంగళవారం ఆమె జన్మనిచ్చారు. ప్రసూతి వైద్య సేవలకు ఆమె సివిల్ ఆసుపత్రిలో చేరడంపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అభినందనలు తెలిపారు. సర్కారు దవాఖానాల పట్ల నమ్మకం పెంచే విధంగా న్యాయమూర్తి జ్యోతిర్మయి ఆదర్శంగా నిలుస్తారని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రశంసించారు. తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గుల్జార్‌హౌస్ సమీపంలో అగ్నిప్రమాదం.. ముగిసిన క్లూస్ టీమ్ విచారణ



హైదరాబాద్,20 మే (క్రాంతి న్యూస్):చార్మినార్ గుల్జార్‌హౌస్ సమీపంలోని ఓ భవనంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై క్లూస్ టీమ్ అధికారుల విచారణ పూర్తయింది. ఇంటి లోపలికి వెళ్లి క్లూస్ టీమ్ ఘటనా స్థలాన్ని పరిశీలించింది. గోడలు బీటలు వారినట్లు అధికారులు గుర్తించారు. భవనం కూలిపోయే అవకాశం ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భవనంలో 14 ఏసీలు ఉన్నట్లు అధికారుల విచారణలో వెల్లడైంది. ఆదివారం జరిగిన ఈ ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మరోవైపు ఈ ఘటనపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం స్పందించింది. 17 మంది మృతిపై జూన్ 30లోగా నివేదిక సమర్పించాలని సీఎస్‌తోపాటు హైదరాబాద్ సీపీ, అగ్నిమాపక డీజీ, టీఎస్ఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేసింది.

## ఏం నేరం చేశారని కేసీఆర్‌ను వేధిస్తున్నారు?: మాజీ ఎమ్మెల్యే



ఆర్మూర్ ,20 మే (క్రాంతి న్యూస్): రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న కక్ష సాధింపు చర్యలకు పరాకాష్ట అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో కేసీఆర్‌కు వచ్చిన పేరుప్రతిష్టలు చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం విషం కక్కుతున్నదని ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. నయాపైసా దుర్వినియోగం లేకున్నా ఏదో అవినీతి జరిగినట్లు అబద్ధాలు ప్రచారం చేసి ప్రజలను పక్కదారి పట్టించిన కాంగ్రెస్ జిత్తులమారి రాజకీయం చూసి గోబెల్స్ కూడా సిగ్గు పడతాడని ఎద్దేవా చేశారు. అసలు ఏం నేరం చేశారని కేసీఆర్‌ను వేధిస్తున్నారని ప్రశ్నించారు. ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ సాధించినందుకా? 14 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో కాంగ్రెస్, బీజేపీలను గడగడలాడించి మెడలు వంచినందుకా? తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల కలను సాకారం చేసేందుకు ఆమరణ దీక్ష చేపట్టి చావు నోట్లో తలపెట్టి పోరాడినందుకా? పదేళ్ల ముందు చూపు పాలనతో తెలంగాణ వరప్రదాయని కాళేశ్వరం కట్టి కోటి ఎకరాలకు సాగు నీరిచ్చి తెలంగాణను సస్యశ్యామలం చేసినందుకా? అని నిలదీశారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయలేక చేతులెత్తేసిన రేవంత్‌రెడ్డి.. కేసీఆర్‌కు నోటీసుల పేరుతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. కేసీఆర్‌తో గోక్కున్నోళ్లెవరూ బాగుపడలేదని, ఆయన జోలికొచ్చినందుకు కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

# కర్నూలు నుంచి విజయవాడకు ఇక మరింత ఈజీగా ప్రయాణం..



అమరావతి ,20 మే (క్రాంతి న్యూస్):ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త వినిపించింది. ఏపీ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి కేంద్రం సహకారం అందిస్తున్న సంగతి తెలిసిందే. అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దటంలో రాష్ట్రంతో కలిసి పనిచేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా ప్రకటించారు. ఈ క్రమంలోనే అమరావతిని వివిధ ప్రాంతాలతో అనుసంధానం చేసేలా కేంద్రం చర్యలు చేపడుతోంది. ఇప్పటికే అమరావతి రైల్వే లైన్ నిర్మిస్తామని ప్రకటించింది.

అలాగే అమరావతిలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సైతం కసరత్తు జరుగుతోంది. తాజాగా అమరావతిని రాయలసీమ ప్రాంతాన్ని అనుసంధానం చేసేలా కేంద్ర పౌరవిమానయాన శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఎక్స్ వేదికగా వెల్లడించారు.

ఏపీ రాజధాని ప్రాంతమైన విజయవాడ, కర్నూలు మధ్య విమాన సర్వీసును ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. జూలై రెండో తేదీ నుంచి విజయవాడ కర్నూలు విమాన సర్వీసులు మొదలవుతాయని ఎక్స్ వేదికగా ప్రకటించారు. విజయవాడ కర్నూలు విమాన సర్వీసు ప్రతి సోమవారం, బుధవారం, శుక్రవారాల్లో అందుబాటులో ఉంటుంది. ఇండిగో ఎయిర్‌లైన్స్ విజయవాడ కర్నూలు విమాన సర్వీసును నడపనుంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని ప్రాంతం అమరావతిని కర్నూలును కలుపుతూ విజయవాడ – కర్నూలు – విజయవాడ మధ్య కొత్త విమాన మార్గాన్ని ప్రారంభిస్తున్నామని.. ఈ కొత్త విమాన సర్వీస్ ద్వారా అంతర్–రాష్ట్ర కనెక్టివిటీ బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమాన ప్రయాణాన్ని ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావాలన్న తమ సంకల్పం వైపుగా ఇది కీలకమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. మరోవైపు విజయవాడ కర్నూలు మధ్య విమాన సర్వీసులు ప్రారంభించాలని మంత్రి టీజీ భరత్.. గతంలోనే రామ్మోహన్ నాయుడును కోరారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి.. తాజాగా విజయవాడ కర్నూలు విజయవాడ మధ్య జులై రెండు నుంచి విమాన సర్వీసులు అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించారు. ఈ సర్వీసు ద్వారా విజయవాడ కర్నూలు మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించాలని.. అలాగే రాయలసీమ ప్రాంతంతో రాజధాని కనెక్టివిటీని మెరుగుపడుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# బోరుగడ్డ అనిల్‌కు 14 రోజుల రిమాండ్!



బోరుగడ్డ అనిల్‌కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. వచ్చే నెల మూడో తేదీ వరకు గుంటూరు ఆరవ అదనపు కోర్టు రిమాండ్ విధించింది. రిమాండ్ విధించడంతో పోలీసులు రాజమండ్రి సెంట్రల్ జైలుకు బోరుగడ్డ అనిల్‌ను తరలించారు. పీటీ వారెంట్ మీద అనంతపురం జైలు నుంచి గుంటూరు కోర్టుకు పోలీసులు తీసుకువచ్చారు. పెదకాకాని మండల సర్వేయర్ మల్లికార్జునరావును బెదిరించిన కేసులో అనిల్‌కు రిమాండ్ పడింది.

తన స్థలానికి సంబంధించిన సర్టిఫికెట్ ఇవ్వాలంటూ 2016 మే 9న పెదకాకాని మండల సర్వేయర్ మల్లికార్జునరావును బోరుగడ్డ అనిల్ బెదిరించారు. తన విధులకు ఆటంకం కలిగించి బెదిరించడంపై పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. గత ఎనిమిది ఏళ్లుగా ఈ కేసులో కోర్టుకి అనిల్ హాజరుకాలేదు. దీంతో నేడు పీటీ వారెంట్‌పై అనంతపురం జైలు నుంచి పోలీసులు గుంటూరు కోర్టుకు తీసుకొచ్చారు. మే మూడో తేదీ వరకు రిమాండ్ విధించడంతో రాజమండ్రి సెంట్రల్ జైలుకు అనిల్‌ను తరలించారు.

# జీవో-4పై వీఆర్వోల నిరసన



పొదిలి,20 మే (క్రాంతి న్యూస్): జీవో నెం.4 వలన వీఆర్వోలకు పనిభారం పెరుగుతుందని మంగళవారం తహసీల్దార్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వీఆర్వోల సంఘం అధ్యక్షుడు బాలవెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సచివాలయాల రేషనలైజేషన్ ప్రక్రియలో ఇచ్చిన జీవోఎంఎస్ నెంబర్ 4 వలన వీఆర్వోల క్యాడర్‌కు, ప్రమోషన్ చానల్‌కు అదే విధంగా మి గులు సిబ్బందిని వీఆర్వోలను నియమించేందుకు, వీఆర్వోలపై తీవ్రమైన ఒత్తిడిభారం పడుతుందన్నారు. అందకు నిరసనగా రాష్ట్ర, జిల్లా రెవెన్యూ అధికారుల సంఘం సూచనల మేరకు నిరసన కార్యక్రమం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు కిలారి సుబ్బారావు, అనిల్, రమేష్, బాబాజీ, సంతోష్, నారాయణ, సురేష్ పాల్గొన్నారు.

# కేసులన్నీ తేలితే వైఎస్ జగన్ జైలుకు వెళ్లడం ఖాయం!



కాకినాడ ,20 మే (క్రాంతి న్యూస్):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మినీ మహానాడులో మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు కీలక వ్యాఖ్యలు చేశారు. కేసులన్నీ తేలితే వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ రాష్ట్ర సంపదను దోచుకుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. రూ.3,700 కోట్లు లిక్కర్ ఆదాయం ప్రభుత్వానికి కాకుండా ఆయన ఇంట్లోకి వెళ్లిందన్నారు. 2029 ఎన్నికల తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని యనమల చెప్పారు.

ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ మహానాడుకు యనమల రామకృష్ణుడు ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'కేసులన్నీ తేలితే వైఎస్ జగన్ జైలుకు వెళ్లడం ఖాయం. జగన్ అధికారంలోకి వచ్చే ప్రసక్తి లేదు. గత ప్రభుత్వంలో జగన్ రాష్ట్ర సంపదను దోచుకున్నాడు. రాష్ట్ర ఖజానాను పాడుచేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడు. రూ.3700 కోట్ల లిక్కర్ ఆదాయం ప్రభుత్వానికి కాకుండా జగన్ ఇంటికి వెళ్లింది. రూ.1300 కోట్ల ఇసుక సొమ్ము దోపిడీకి గురైంది' అని యనమల చెప్పారు.

'గత ప్రభుత్వ హయాంలో రూ.14 లక్షల కోట్లు అప్పులు చేశారు. రూ.లక్ష కోట్లు వడ్డీ కట్టాల్సి వస్తుంది. ఖజానాను గాడిలో పెట్టి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. నియోజకవర్గాల పునర్విభజన 2029 ఎన్నికల తర్వాతే ఉంటుంది. 2029 ఎన్నికల ముందు జరిగే అవకాశం ఏమాత్రం లేదు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల వారీగా సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి విజన్ డాక్యుమెంట్ తయారవుతోంది' అని యనమల రామకృష్ణుడు తెలిపారు.

# ఎడ్ల బలప్రదర్శన పోటీలు ప్రారంభం



పీసీపల్లి,20 మే (క్రాంతి న్యూస్):హనుమాన్ జయంతి సందర్భంగా పీసీపల్లి మండలంలోని వెంగళాపురం గ్రామసమీపంలో పాలేటిగంగ దగ్గర 36అడుగుల అభయాంజనేయస్వామి దేవస్థానం కమిటీ వారు ఏర్పాటుచేసిన జాతీయస్థాయి ఎడ్ల పోటీలను మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దృఢమైన శరీరం, నడకలో రాజసం, పందెంలో పౌరుషంతో దేశం గర్వించదగ్గ ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన చూస్తుంటే పండగ వాతావరణం కనిపిస్తుందని అన్నారు. యాంత్రీకరణ లేని రోజుల్లో వ్యవసాయానికి అండగా నిలిచిన ఎడ్లను ప్రోత్సహిస్తూ ఈప్రాంత సంస్కృతిని ముందుకు తీసుకెళ్తున్న అభయాంజనేయస్వామి దేవస్థానం చైర్మన్ కొంపల్లి మాలకొండయ్య అభినందనీయులన్నారు. ప్రస్తుత కాలంలో ఇలాంటి ఔత్సాహిక గ్రామీణ పోటీలు కరువయ్యాయని అన్నారు.

మంగళవారం నిర్వహించిన వ్యవసాయ విభాగం ఎడ్ల పోటీలలో కడపజిల్లా ఖాజీపేట మండలం రహమత్నాన్‌పల్లి గ్రామానికి చెందిన ఇరగంరెడ్డి లక్ష్మీరెడ్డి, బాపట్ల జిల్లా ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన తనుబొద్ది రవిశంకర్‌రెడ్డికి చెందిన ఎడ్లు 5113.3మీటర్లు లాగి మొదటి బహుమతి రూ.50,116 గెలుచుకున్నారు. పత్తిపాడు మండలం పెద్దగొడ్డపాడు గ్రామానికి చెందిన గరికపాటి వెంకట్ జీఎల్‌ఆర్ బుల్స్ 5002.7మీటర్లు లాగి రెండో బహుమతి రూ.40,116 సాధించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలను తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి రైతులు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.

బుధవారం జూనియర్ ఎడ్ల విభాగ ప్రదర్శన, గురువారం సీనియర్ ఎడ్ల విభాగ ప్రదర్శన జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కొంపల్లి మాలకొండయ్య, వెల్ది కొండయ్య, గుదే నాగేశ్వరరావు, కొంపల్లి మధు, పరిమి ఈశ్వరరావు, వేమూరి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# 1 నుంచి షాపుల ద్వారానే రేషన్ పంపిణీ

అమరావతి,20 మే (క్రాంతి న్యూస్):ప్రజా పంపిణి వ్యవస్థ పారదర్శకతతో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఆ క్రమంలో రేషన్ షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం అమరావతిలో మంత్రి నాదెండ్ల మనోహర్ విలేకర్లతో మాట్లాడుతూ.. జూన్ ఒకటో తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారానే రేషన్ పంపిణీ జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. 65 సంవత్సరాలు.. అంతకంటే కంటే ఎక్కువ వయస్సు ఉన్న వృద్ధులకు, దివ్యాంగులకు రేషన్ డోర్ డెలివరీ చేస్తామని ఆయన ప్రకటించారు.



అయితే వ్యాన్ ఆపరేటర్లకు ఉచితంగా వ్యానుని వారికే అందిస్తున్నామన్నారు. దీని ద్వారా రేషన్ అక్రమ రవాణాకు కాస్త అయిన అడ్డుకట్ట పడుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే జగన్ ప్రభుత్వ హయాంలో 9,269 ఎమ్‌డీయూ వాహనాల కొనుగోలు కోసం రూ. 1,800 కోట్లు ఖర్చు చేశారని.. అలాగే పైలట్ ప్రాజెక్ట్‌కు మరో రూ. 200 కోట్లు ఖర్చు చేశారని విమర్శించారు. అయినా ఎక్కడ కూడా ఆశించిన స్థాయిలో ఫలితాలు మాత్రం రాలేదని ఆయన పెదవి విరిచారు. ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా 30 శాతం మంది వినియోగదారులు ఇంటి వద్దకే వాహనాల ద్వారా రేషన్ పంపిణిపై అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు.

పీడీఎస్ బియ్యం స్మగ్లింగ్‌కు వాహన వ్యవస్థ వచ్చిన తర్వాతే అధికమైందని విమర్శించారు. ఈ వ్యవహారంలో 288 కేసులు నమోదు చేశామని..

అలాగే వ్యాన్ ఆపరేటర్లపై వందల కేసులు ఉన్నాయని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. అంతేకాదు.. సిండికేట్‌గా.. ఒక వ్యవస్థగా ఏర్పడి.. గ్రీన్ చానల్ ఏర్పాటు చేసి రైస్ స్మగ్లింగ్‌కు పాల్పడ్డారని ఆయన వివరించారు. నెలకు రూ. 27 వేలు కార్పొరేషన్ నుంచి వ్యాన్ ఆపరేటర్లకు నగదు చెల్లిస్తున్నామని చెప్పారు. ఇక ప్రతి నెల 1 నుంచి 15వ తేదీ వరకు ఉదయం నుంచి రాత్రి వరకు రేషన్ షాప్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ 15 రోజులు మాత్రమే పని చేసే వాహనాలకు గత ప్రభుత్వం నీళ్ల ప్రాయంగా ఖర్చు చేసిందని మండిపడ్డారు.

మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. అనంతపురంలో ఎనర్జీ రంగం ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. డైకిన్ ఎయిర్ కండిషన్ సంస్థ.. తన యూనిట్‌ను రూ. 2475 కోట్ల పెట్టుబడితో ఇక్కడ ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ పరిశ్రమ ద్వారా 5400 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఇక భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి 500 ఎకరాలు భూమిని ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ఐటీ సెక్టార్, ఇండస్ట్రియల్ హబ్‌గా విశాఖపట్నం రూపాంతరం చెందుతోందన్నారు.

అలాగే బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అమరావతిలో న్యాయ విశ్వ విద్యాలయానికి స్థలం కేటాయింపు జరిగిందని చెప్పారు. ఇక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏలూరులో స్థాపించాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో ఉన్న అన్ని విశ్వ విద్యాలయాలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

ఇక శ్రీపొట్టి శ్రీరాములు యూనివర్సిటీనీ రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. రేషన్ కార్డులలో పేరు చేర్చడం కోసం దాదాపు మూడున్నర లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ దరఖాస్తుల్లో మార్పు చేర్పులలో ప్రస్తుతం కొన్ని సాంకేతిక సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు. వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 70 వేల మెట్రిక్ టన్నుల అక్రమ బియ్యాన్ని కూటమి ప్రభుత్వం సీజ్ చేసిందని మంత్రి పార్థసారథి వివరించారు.

# రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

**అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) రాష్ట్ర కార్యదర్శి చంద్రన్న**



నర్సంపేట,20 మే (క్రాంతి న్యూస్):ఆరుగాలం కష్టపడి దేశానికి అన్నం పెట్టే రైతాంగం యొక్క సంక్షేమాన్ని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విస్మరిస్తున్నాయని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పాయం చంద్రన్న ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) వరంగల్ డివిజన్ ప్రథమ మహాసభ మైదం పాణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాయం చంద్రన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుతూ దేశ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నడుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని సరైన సమయానికి కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాలకు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయకుండా రాష్ట్ర రైతాంగాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర చట్టాన్ని తీసుకురావాలని, వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, నకిలీ ఎరువులు, పురుగుమందులను అరికట్టాలని, వర్షాకాలం ప్రారంభంలో రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న రైతు వ్యతిరేక సంస్కరణలపై సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. జులై 29న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులతో పాటు రైతు, కూలీలు క్రియాశీలకంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి, వరంగల్ డివిజన్ అధ్యక్షులు అర్షం సుధాకర్, జిల్లా నాయకులు సాబిరికానీ మోహన్, మురళి ,కొమురెల్లి, రాజు, గబ్బెట దేవేందర్, వెంకన్న, యాకయ్య, ఐలన్న, శ్రీనివాస్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాక్ ఉగ్రవాద నెట్‌వర్క్ నడ్డివిరిచాం



లక్నో ,20 మే (క్రాంతి న్యూస్): ఆపరేషన్ సిందూర్ తో భారత సాయుధ బలగాలు మెరుపుదాడులు జరిపి ఉగ్రవాదం మూలాలపై దాడి చేశాయని, పాకిస్థాన్ అర్మీ నెట్‌వర్క్‌ను దిగొచ్చేలా చేశాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. లక్నోలో మంగళవారంనాడు జరిగిన డాక్టర్ కేఎన్ఎస్ మెమోరియల్ ఆసుపత్రి 25వ వార్షికోత్సవంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరయ్యారు.

నిపుణులైన సర్జన్లులా..

పాకిస్థా, పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలపై మే 7న జరిపిన మిలటరీ దాడులపై రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, నిపుణులైన సర్జన్లులా మన బలగాలు సత్తా చాటుకున్నాయని చెప్పారు. "నిపుణులైన డాక్టర్లు, సర్జన్లు ఎలా వ్యవహరిస్తారో మన బలగాలు కూడా అలాగే పనిచేశాయి. ఉగ్రవాద మూలాలలై ప్రతిభావంతంగా దాడులు జరిపాయి" అని అన్నారు. భారత్ చేపట్టిన మిలటరీ ఆపరేషన్ ఎంతో క్రమశిక్షణతో, కచ్చితత్వంతో, పౌరులకు ఎలాంటి హాని జరక్కుండా నిర్వహించినట్టు చెప్పారు. ఉగ్రవాదులను శిక్షించడం, అమాయక ప్రజలకు ఎలాంటి హాని జరక్కుండా చూడటంలో మన బలాగాలు ఎంతో చాకచక్యంగా వ్యవహరించాయని ప్రశంసించారు. పాకిస్థాన్ మాత్రం పౌరులు, ప్రార్థనా స్థలాలను టార్గెట్ చేసిందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. "అది వాళ్ల (పాక్) అలవాటు. పాకిస్థాన్ ఓటమిని అంత తేలిగ్గా అంగీకరించదు. భారత భూభాగంపై ప్రతిదాడులకు ప్రయత్నించింది. పౌరులను, ప్రార్థనా స్థలాలను కూడా వదల్లేదు. అయితే మన బలగాలు వాళ్లకు గట్టి సమాధానం ఇచ్చాయి" అని అన్నారు.

పాకిస్థాన్ భవిష్యత్తుపై యోగి ఆదిత్యానాథ్ మాట్లాడుతూ, పాకిస్థాన్ తన నాశనం తానే కొనితెచ్చుకుంటుందని అన్నారు. భారత్ చర్యల వల్ల కానీ, తాను పెంచిపోషించిన ఉగ్రవాదం వల్ల కానీ పాకిస్థాన్ నాశనం కానుందని జోస్యం చెప్పారు.

# బంగారం స్మగ్లింగ్ కేసులో రన్యారావుకు బెయిల్.. అయినా జైల్లోనే



బెంగళూరు,20 మే (క్రాంతి న్యూస్): బంగారం అక్రమ రవాణా కేసు లో ఇటీవల పట్టుబడిన కన్నడ నటి రన్యారావు కు బెంగళూరులోని ఆర్థిక నేరాలను విచారించే ప్రత్యేక కోర్టు మంగళవారంనాడు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఆమెతో పాటు ఈ కేసులో మరో నిందితుడు తరుణ్ కొండూరు రాజుకు కూడా షరతులపై బెయిల్ ఇచ్చింది. చెరో రూ.2 లక్షల పూచీకత్తుతో పాటు రెండు ష్యూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. అయితే, ఈ కేసులో బెయిలు లభించినప్పటికీ ఇప్పటికిప్పుడు రన్యారావు జైలు నుంచి విడుదల కాకపోవచ్చు. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నిరోధక చట్టం కాఫిపోసో కింద నమోదైన కేసులో ఆమెకు ఇంకా ఊరట లభించలేదు. ఈ కేసులో నిందితులను ఏడాది వరకూ బెయిల్ లేకుండా నిర్బంధంలోనే ఉంచే వీలుంది. కాగా, గోల్డ్ స్మగ్లింగ్ కేసులో డెరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) 60 రోజుల్లోగా కోర్టుకు ఛార్జిషీటు దాఖలు చేయడంలో విఫలం కావడంతో రన్యారావు, రాజుకు మంగళవారంనాడు ప్రత్యేక కోర్టు బెయిల్ మంజూరు చేసింది. విచారణ ఎప్పుడు జరిగినా హాజరు కావాలని, సాక్షులను, సాక్ష్యాలను ప్రభావితం చేయరాదని, ఇన్వెస్టిగేషన్‌కు సహకరించాలని, ముందస్తు అనుమతి తీసుకోకుండా దేశం విడిచి వెళ్లరాదని, ఇదే తరహా నేరాలకు మళ్లీ పాల్పడరాదని కోర్టు షరతులు విధించింది.

రన్యారావు మార్చి 3న దుబాయి నుంచి బెంగళూరు వస్తుండగా విమానాశ్రయంలో పట్టుబడ్డారు. రూ.12.56 కోట్లు విలువచేసే 14.2 కిలోల బంగారు కడ్డీలను ఆమె నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలోనే రాజు, బళ్లారి నగల వ్యాపారి సాహిల్ సకరియా జైన్‌ను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ ముగ్గురూ బెంగళూరులోని పరప్పన అగ్రహార సెంట్రల్ జైలులో ఉంటున్నారు. కాగా, కాఫిపోసా చట్టం కింద రన్యారావును నిర్బంధంలో ఉంచడాన్ని ఆమె తల్లి కర్ణాటక హైకోర్టులో ఈ నెల మొదట్లో సవాలు చేశారు. దీనిపై అభ్యంతరాలు తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించిన హైకోర్టు.. కేసు విచారణను జూన్ 3వ తేదీకి వాయిదా వేసింది.

## ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ పదవీ కాలం పొడిగింపు



కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్ కుమార్ డేకా పదవీ కాలాన్ని మరో ఏడాది పాటు పొడిగించింది. ఆయన పదవీకాలం పొడిగింపునకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. ఈ ఏడాది జూన్ 30న తపన్ కుమార్ డేకా పదవీ విరమణ చేయాల్సి అంది. కాగా, ఆయన పదవీకాలాన్ని ఏడాది పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడేంతవరకూ పొడిగిస్తూ ఏసీసీ నిర్ణయం తీసుకున్నట్టు మంగళవారంనాడు ఒక అధికారిక ఉత్తర్వులో పేర్కొన్నారు.

హిమాచల్ ప్రదేశ్ కేడర్‌కు చెందిన 1988 బ్యాచ్ అధికారి అయిన డేకా.. 2022లో రెండేళ్ల కాలానికి ఐబీ చీఫ్‌గా నియమితులయ్యారు. 2023లో ఆయన పదవీకాలాలన్ని పొడిగించారు. అది ఈ ఏడాది జూన్‌తో ముగియాల్సి ఉండటంతో మరో ఏడాది పదవీకాలాన్ని పొడిగించారు. భారతదేశ కౌంటర్ టెర్రరిజం స్ట్రాటజీలో ఆయనకు విశేషానుభవం ఉంది. టెర్రరిస్టు నెట్‌వర్క్‌లు, తిరుగుబాటు గ్రూపులను టార్గెట్ చేయడంతో పాటు పలు ఆపరేషన్‌లో ఆయన కీలకంగా వ్యవహరించారు. 2008 ముంబై ఉగ్రదాడి సమయంలో కౌంటర్ ఆపరేషన్‌కు బాధ్యత వహించారు.

# యూరియా సరఫరా చేయండి : నడ్డాకు తుమ్మల విజప్తి



రాష్ట్రానికి ఏప్రిల్, మే నెలలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన ఎరువులను పూర్తిగా సరఫరా చేయాలని కేంద్ర మంత్రి నడ్డా ను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. మంగళవారం ఆయన నడ్డాకు లేఖ రాశారు. ఈసందర్భంగా పేర్కొంటూ ఈ వానాకాలం సీజన్?కు 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించింది. దానిలో భాగంగా ఏప్రిల్ నెలకు 1.70 లక్షల మెట్రిక్ టన్నులు, మే నెలకు 1.60 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయింపులు చేయగా, ఏప్రిల్ లో కేవలం 1.20 లక్షల మెట్రిక్ టన్నులు, మే నెలలో ఇప్పటి వరకు 0.52 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ అదనపు సంచాలకుల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర అవసరాల దృష్ట్యా కేటాయింపులు జరిపిన విధంగా వెంటనే యూరియాను పంపించాల్సిందిగా లేఖ ద్వారా విజప్తి చేసినట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా ఖరీఫ్ సీజన్ ఆరంభం నాటికి 4 లక్షల నుండి 5 లక్షల టన్నుల మేరకు యూరియాను ముందస్తుగా నిల్వచేయాలని కోరారు. సీజన్ లో డిమాండ్ కు తగ్గట్లుగా సరఫరా చేయడం జరుగుతుందని, ఈ నిల్వలు, అప్పుడు సరఫరా కాబడే యూరియాతో కలిపి రైతులకు అందచేయడం ద్వారా ఎక్కడా ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా చూస్తున్నామని తెలిపారు.

## టీజీఆర్జేసీ సెట్-2025 ఫలితాలు విడుదల



తెలంగాణ గురుకుల విద్యాలయాలలో ప్రవేశాలకు నిర్వహించే టీజీఆర్జేసీ సెట్-2025 ప్రవేశ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. ఈ పరీక్షకు హాజరైన 61,476 మంది విద్యార్థుల ఫలితాలు గ్రూపుల వారీగా, మార్కులు, ర్యాంక్ జాబితాతో పాటు విడుదల చేసినట్లు గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి సీహెచ్ రమణకుమార్ తెలిపారు. ఈ ఫలితాలను http://tgrjccet.cgg.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రవేశ పరీక్షకు కనీస అర్హత మార్కులు లేవని, విద్యార్థుల ప్రతిభ, రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ చేపట్టి, కోరుకున్న కాలేజీలో ప్రవేశం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 10న టీజీఆర్జేసీ సెట్ పరీక్ష నిర్వహించారు.

# రాణించిన వైభవ్, సంజూ.. చెన్నైపై రాజస్థాన్ గెలుపు



వైభవ్ సూర్యవంశీ అర్ధసెంచరీతో రాణించడంతో పాటు కెప్టెన్ సంజూ శాంసన్ కీలక ఇన్నింగ్స్ ఆడడంతో రాజస్థాన్ రాయల్స్ ఓ గెలుపు అందుకుంది. చెన్నై సూపర్ కింగ్స్‌పై సాధికారిక విజయం సాధించింది. చెన్నైపై ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఈ రోజు రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడ్డాయి . టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ జట్టు కెప్టెన్ సంజూ శాంసన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో చెన్నై టీమ్ బ్యాటింగ్‌కు దిగింది. 12 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయిన చెన్నైను ఓపెనర్ ఆయుష్ మాత్రే (43) ఆదుకున్నాడు. మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మిడిలార్డర్‌లో బ్రేవిస్ (42), శివమ్ దూబే (39) కీలక పరుగులు చేశారు. చివర్లో రాజస్తాన్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ధోనీ (16) పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. దీంతో చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 187 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లలో యుద్వీర్ సింగ్, ఆకాశ్ మధ్వాల్ మూడేసి వికెట్లు తీశారు.

చెన్నై నిర్దేశించిన 188 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్‌కు ఓపెనర్లు అద్భుత ఆరంభాన్ని అందించారు. యశస్వి జైస్వాల్ (36) మెరుపు వేగంతో పరుగులు చేశాడు. యశస్వి ఔటైన తర్వాత వైభవ్ సూర్యవంశీ (57), కెప్టెన్ సంజూ శాంసన్ (41) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 98 పరుగులు జోడించి విజయానికి బాటలు వేశారు. చివర్లో ధ్రువ్ జురెల్ (31 నాటౌట్) లాంఛనాన్ని పూర్తి చేశాడు. దీంతో రాజస్థాన్ 17.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది.

ఆరోగ్య క్రాంతి
బుధవారం 21 మే 2025
epaper.krtvnews.com

# మీకు ఆస్తమా ఉందా?

## అయితే వీటి జోలికి పోవద్దంటున్న నిపుణులు

హెల్త్ న్యూస్ , 20 మే (క్రాంతి న్యూస్ ): ప్రస్తుతం ఆస్తమాతో ఇబ్బంది పడుతున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. ఇది శ్వాసకోశ వ్యవస్థకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధి. ఆస్తమా ఒకసారి వచ్చిందంటే లైఫ్ లాంగ్ కొనసాగుతుంది. ఈ వ్యాధి వల్ల కొన్ని సందర్భాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన అలసట, నిద్రలో అంతరాయం లాంటి సమస్యలు ఎదురవుతుంటాయి. ఈ క్రమంలోనే ఆస్తమాతో బాధపడేవారు మందులు వాడటంతో పాటు తినే ఆహారంపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి అవసరం ఉంది. కొన్ని పదార్థాలు తినడం వల్ల ఆరోగ్యం మీద ప్రతికూల ప్రభావం పడుతుందంటున్నారు. అలాంటి ఆహార పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!



టీ, కాఫీకి దూరంగా : రోజు ఉదయం, సాయంత్రం టీ, కాఫీ తాగే అలవాటు చాలా మందిలో ఉంటుంది. వీటిలో కెఫిన్ స్థాయి అధికంగా ఉండటం వల్ల నాడీ వ్యవస్థను ఉత్తేజపరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల హృదయ స్పందన రేటు వేగంగా మారిపోవచ్చు, దీంతో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి కెఫిన్ అనేది మరింత తీవ్రతరం చేయవచ్చునని తెలిపారు.

చల్లని పదార్థాలు తినవద్దు : వంట చేయడానికి తాజా ఆహార పదార్థాలు అవసరమే. కానీ ఫ్రీజర్‌లో నిల్వ ఉంచిన ఆహారపదార్థాలు, పచ్చళ్లు అనేవి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి ఎలర్జీ ప్రభావం పెంచడంతో పాటు శ్వాసనాళాలు బిగుసుకుపోవడానికి కారణమవుతుందని పేర్కొన్నారు. చల్లగా ఉండే కూల్ డ్రింక్స్ లాంటివి తాగడం వల్ల గొంతు చల్లబడుతుంది, కానీ ఆస్తమా బాధితులకు ప్రమాదకరమని వివరించారు.

ఆస్తమా బాధితులు చల్లని పదార్థాలు తీసుకోవడం వల్ల గొంతులో వాపు ఏర్పడి శ్వాస తీసుకోవడానికి ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు. చల్లని, తీపి ఐస్ క్రీం గొంతు సమస్యలను కలిగిస్తుందని తెలిపారు. శరీర ఉష్ణోగ్రత తక్కువగా ఉండటం వల్ల, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉండవచ్చునని వివరించారు. దీనితో పాటు, గొంతులో శ్లేష్మం పెరగడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతుందని వీటికి దూరంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని తెలిపారు.

ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను నివారించండి : పిజ్జా, బర్గర్ లాంటి వంటి ఆహారాలు ఎక్కువగా ప్రాసెస్ చేయబడతాయి. ఇవి ఎక్కువ కాలం నిల్వ ఉండేందుకు కెమికల్స్ వాడతారని నిపుణులు పేర్కొన్నారు. వీటి వల్ల శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను బలహీనపరచడంతో పాటు శ్వాస సమస్యను మరింత కష్టతరం చేస్తుందని సూచిస్తున్నారు. బాల్యం, యుక్తవయస్సులో ఫాస్ట్ ఫుడ్ వినియోగం వల్ల వయోజన ఆస్తమా నియంత్రణ ప్రతికూలంగా ప్రభావితమవుతుందని National Library of medicine పేర్కొంది.

ఫ్రైడ్ రైస్, మంచూరియా, నూడిల్స్ వంటివి సాధారణంగా సెమీ బాయిల్డ్ ఆయిల్‌లో వేయిస్తారు. వీటిలో సోడియం మరియు MSG (Monosodium Glutamate) వంటి పదార్థాలు అధికంగా ఉండటం వల్ల శ్వాసకోశ వ్యవస్థపై ఒత్తిడిని పెరుగుతుందని, ఆస్తమాతో బాధపడేవారు వీటిని పూర్తిగా నివారించడం మంచిదని నిపుణులు సలహా ఇస్తున్నారు.


ధూమపానం, మద్యం సేవించడం మానుకోండి : 'మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరం' ఈ విషయం అందరికి తెలిసిన విషయమే. ఆల్కహాల్ అనేది శరీరాన్ని బలహీనపరచడంతో పాటు రోగనిరోధక శక్తి తగ్గిపోతుందని, పొగతాగడం వల్ల శ్వాస నాళాలు అనేవి హానికర పదార్థాల ప్రభావానికి లోనవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఆస్తమాతో బాధపడేవారు ఈ రెండింటికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఆస్తమా ప్రాథమిక నివారణ, వ్యాధి నిర్వహణ రెండింటికీ పొగా తాగడం తగ్గించడం చాలా ముఖ్యమని World Health Organization పేర్కొంది.

కొంతమంది చక్కెరకు బదులుగా కృత్రిమ తీపి పదార్థాలను ఉపయోగిస్తారు. ఇవి తియ్యగా ఉంటాయి, కానీ అవి శరీరంలోని హార్మోన్లను ప్రభావితం చేస్తాయని నిపుణులు అంటున్నారు. దీని వల్ల శ్వాసకోశ వ్యవస్థలో సమస్యలు వస్తాయని, ఆస్తమా రోగులు దీనిని తీసుకోవడం మానేస్తే ఆరోగ్యానికి మంచిదని పేర్కొన్నారు.

ఆస్తమాతో బాధపడేవారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ తినే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. చల్లని, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు , కెఫిన్ కలిగిన పానీయాలు, ఆల్కహాల్, ధూమపానం వినియోగాన్ని తగ్గించాలని పేర్కొన్నారు.

# కరోనా కొత్త వేరియంట్ ప్రమాదకరమా

హెల్త్ న్యూస్ , 20 మే (క్రాంతి న్యూస్ ):కొవిడ్ పేరు తలుచుకుంటేనే వెన్నులో వణుకు పుడుతుంది. దాదాపు ఏడాదిన్నర పాటు ప్రపంచాన్ని అల్లాడించింది. లక్షలాది మంది ప్రాణాలను బలి తీసుకుంది. భారత్ లోనూ తీవ్ర ప్రభావాన్ని చూపించింది ఈ వైరస్. వుహాన్ నుంచి మొదలై ప్రపంచ దేశాలకు వ్యాప్తి చెందింది. లాక్ డౌన్ లు, ఐసోలేషన్, భౌతిక దూరం..ఇలా ఎన్నో నియమాలు పాటించాల్సి వచ్చింది. ఇద్దరు మనుషులు కాస్త దగ్గరగా నిలబడడానికి కూడా భయపడిన రోజులు అవి. ఎలాగోలా ఆ వైరస్ బారి నుంచి బయటపడ్డాం.



వ్యాక్సిన్ లు వచ్చాయి. అందరిలోనూ ఇమ్యూనిటీ పెరిగింది. అంతా రిలాస్ అయిపోయాం అనుకుంటున్న సమయంలో ఇప్పుడు మరోసారి కరోనా వైరస్ కలవర పెడుతోంది. కొత్త వేరియంట్ JN..1 కేసులు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇప్పటి వరకూ ఇండియాలో ఈ వేరియంట్ పై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కానీ..అందరిలోనూ ఒకప్పటి గుబులు మళ్లీ మొదలైంది. అసలేంటీ కొత్త వేరియంట్. మళ్లీ ఎందుకు వ్యాప్తి చెందుతోంది. ఈ వేరియంట్ సోకితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇవన్నీ వివరంగా తెలుసుకుందాం.

JN. 1 వేరియంట్

**2023**లో ఒమిక్రాన్ వేరియంట్ ఎంత ఆందోళన సృష్టించిందో గుర్తుండే ఉంటుంది. ఉన్నట్టుండి ఈ వేరియంట్ తో కేసులు పెరిగిపోయాయి. ఇప్పుడు ఇదే క్రమంలో జేఎన్ **1** వేరియంట్ పుట్టుకొచ్చింది. ఇది ఒమిక్రాన్ కన్నా వేగంగా వ్యాప్తి చెందుతోందని చెబుతున్నారు. పైగా ఇలా వ్యాప్తి చెందిన ప్రతిసారీ అది ఒకటి కన్నా ఎక్కువ సార్లు మ్యుటేట్ అవుతోంది. అంటే..దాని డీఎన్ఏలో మార్పులు వస్తూనే ఉన్నాయి. ఆందోళనకరమైన విషయం ఏంటంటే..మన బాడీలో ఉండే ఇమ్యూనిటీ నుంచి తప్పించుకునేందుకు ఈ వేరియంట్ కనీసం **30** మ్యుటేషన్స్ కి గురయ్యే అవకాశముంటుంది. అంటే ఎంత వేగంగా అది వ్యాప్తి చెందుతుందో అర్థం చేసుకోవచ్చు. అందుకే ఈ స్థాయిలో ఆసియా దేశాల్లో కేసులు పెరుగుతున్నాయి.

ఒరిజినల్ వైరస్ కన్నా డేంజర్

ఇందాక చెప్పుకున్నట్టుగా ఇది ఒమిక్రాన్ నుంచి వచ్చిన వేరియంట్. అయితే..ఒమిక్రాన్ వేరియంట్ తోనే సతమతం అయ్యారు. అయితే..ఇప్పుడీ వేరియంట్ అంత కన్నా వేగంగా స్ప్రెడ్ అవుతోంది. అతి తక్కువ సమయంలో ప్రపంచంలో చాలా దేశాలకు వ్యాప్తి చెందింది. అందుకే మరోసారి కొవిడ్ భయం అందరిలోనూ మొదలైంది. యేల్ మెడిసిన్ ప్రకారం..ఈ స్థాయిలో వ్యాప్తి చెందడానికి కారణం..వైరస్ లోని స్పైక్ ప్రోటీన్. ఇందులో ఊహించని మార్పులు వచ్చినప్పుడు వైరస్ యాక్టివ్ అవుతుంది. అగ్రెసివ్ గా వ్యాప్తి చెందుతుంది. రోగనిరోధక శక్తి వలయాన్ని కూడా ఛేదించుకుని మరీ స్ప్రెడ్ అవుతుంది. దీనిపై ఇంకా అన్ని చోట్లా పరిశోధనలు జరుగుతున్నాయి.

వేరియంట్ లక్షణాలేంటి

కరోనా వైరస్ సోకినప్పుడు ఒక్కొక్కరికీ ఒక్కో విధంగా లక్షణాలు కనిపించాయి. కొందరికి విపరీతంగా జలుబు చేసింది. మరి కొందరు జ్వరం వచ్చింది. ఇంకొందరిలో రుచి, వాసన పోయింది. కాస్త వయసు మీద పడిన వాళ్లలో శ్వాస సంబంధిత సమస్యలూ వచ్చాయి. అయితే..ఇప్పుడు జేఎన్ **1** వేరియంట్ సోకినప్పుడూ కొన్ని రకాల లక్షణాలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు వైద్యులు. అందులో మొదటిది పొడి దగ్గు. వైరస్ సోకిన వెంటనే గొంతుపై ప్రభావం చూపిస్తోంది. ఈ కారణంగానే విపరీతంగా పొడి దగ్గు వస్తోంది. దీంతో పాటు జలుబు కూడా ఇబ్బంది పెడుతోంది. ముక్కు మూసుకుపోవడం, ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడడం లాంటి లక్షణాలూ కనిపిస్తాయి.

తలనొప్పి, జ్వరం

ఈ వేరియంట్ సోకిన వాళ్లలో తలనొప్పి తీవ్రంగా వేధిస్తోంది. దీంతో పాటు నోట్లో కురుపులు వస్తున్నాయి. ఇక ఈ వైరస్ సోకిన వెంటనే జ్వరం వస్తున్నట్టు గుర్తించారు వైద్యులు. విపరీతమైన నీరసం, కళ్లు తిరగడం లాంటివీ ఈ వేరియంట్ లక్షణాలే. వీటితో పాటు రుచి, వాసన కోల్పోతున్నారు. అయితే..వీటన్నింటితో పాటు డయేరియా కూడా ఇబ్బంది పెడుతోంది. ఈ సింప్టమ్ చాలా మందిలో కనిపిస్తున్నట్టు గుర్తించారు.

ఇండియాలో పరిస్థితి ఏంటి

ఈ ఏడాదిలో మే **19** నాటికి భారత్ లో **257** యాక్టివ్ కరోనా కేసులు నమోదయ్యాయి. అయితే..ఈ కేసులు నమోదవడానికి కారణాలేంటన్నది మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. ఇప్పటికే భారత్ అప్రమత్తమైంది. జేఎన్ వేరియంట్ చాలా వేగంగా వ్యాప్తి చెందుతుండడం వల్ల మళ్లీ ఒకప్పటి పరిస్థితులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ప్రస్తుతానికి కొవిడ్ వ్యాప్తి కంట్రోల్ లోనే ఉందని, ఎలాంటి భయాలు పెట్టుకోనక్కర్లేదని స్పష్టం చేస్తోంది.

దేశ జనాభాతో పోల్చి చూస్తే ఇప్పుడు నమోదైన కొవిడ్ కేసులు చాలా తక్కువ అని, అందుకే అనవసరంగా టెన్షన్ పడాల్సిన అవసరం లేదని వివరిస్తున్నారు అధికారులు. అయితే..జలుబు, జ్వరం లాంటి లక్షణాలు కనిపిస్తే మాత్రం కాస్త జాగ్రత్తగా ఉండాలి. జలుబు ఉన్నంత మాత్రాన కొవిడ్ సోకిందని కాదు. కొన్ని సార్లు వాతావరణంలో మార్పుల వల్ల కూడా ఇలా జరుగుతుంటుంది. జలుబుతో పాటు ఇందాక చెప్పిన లక్షణాలన్నీ కనిపిస్తే అప్పుడు వెంటనే టెస్ట్ చేయించుకోవడం మంచిది. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మనల్ని

క్రాంతి
బుధవారం 21 మే 2025
# క్రీడలు
epaper.krtvnews.com

## ముంబై ఇండియన్స్‌లోకి
# బెయిర్‌స్టో.. మరో ఇద్దరు కూడా..!

స్పోర్ట్స్ న్యూస్ , 20 మే (క్రాంతి న్యూస్ ): జాతీయ జట్టు విధుల కారణంగా ప్లే ఆఫ్స్‌కు దూరం కానున్న ర్యాన్ రికెల్టన్ (సౌతాఫ్రికా), కార్బిన్ బాష్ (సౌతాఫ్రికా), విల్ జాక్స్ (ఇంగ్లండ్) స్థానాలను ముంబై ఇండియన్స్ మరో ముగ్గురితో భర్తీ చేసుకుంది. విల్ జాక్స్‌కు ప్రత్యా?మ్నాయంగా జానీ బెయిర్‌స్టో (ఇంగ్లండ్), ర్యాన్ రికెల్టన్‌కు ప్రత్యామ్నాయంగా రిచర్డ్ గ్లీసన్ (ఇంగ్లండ్), కార్బిన్ బాష్‌కు ప్రత్యామ్నాయంగా చరిత్ అసలంకను (శ్రీలంక) జట్టులోకి తీసుకుంది. వీరు ముగ్గురు ఒకవేళ ?ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తే అందుబాటులో ఉంటారు.



లీగ్ చివరి మ్యాచ్ వరకు జాక్స్, రికెల్టన్, బాష్ అందుబాటులో ఉంటారు. బెయిర్‌స్టోను ముంబై యాజమాన్యం రూ.5.25 కోట్లకు సొంతం చేసుకుంది. గ్లీసన్‌ను రూ. కోటికి, అసలంకను రూ. 75 లక్షలకు దక్కించుకుంది.

ఇదిలా ఉంటే, ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఇప్పటికే మూడు ప్లే ఆఫ్స్ బెర్త్‌లు (గుజరాత్, ఆర్సీబీ, పంజాబ్) ఖరారయ్యాయి. మిగిలిన ఏకైక బెర్త్ కోసం ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఇరు జట్లు తలో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉన్నా, వీరి ప్లే ఆఫ్స్ భవితవ్యం మే 21న జరిగే మ్యాచ్‌తో దాదాపుగా డిసైడైపోతుంది.

ఆ రోజు ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో ఢిల్లీ, ముంబై తలపడనున్నాయి. ఆ మ్యాచ్‌లో ముంబై గెలిస్తే ఇంకో మ్యాచ్‌తో సంబంధం లేకుండా ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకుంటుంది. ఒకవేళ ఆ మ్యాచ్‌లో ఢిల్లీ గెలిచినా ప్లే ఆఫ్స్ బెర్త్ అప్పుడే ఖరారు కాదు. ఆ జట్టు తమ చివరి లీగ్ మ్యాచ్‌లో పంజాబ్‌పై (మే 24) కూడా గెలిస్తేనే ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారవుతుంది.

ఒకవేళ ఢిల్లీ.. ముంబైపై గెలిచి, పంజాబ్ చేతిలో ఓడినా ప్లే ఆఫ్స్ బెర్త్‌పై సందిగ్ధత కొనసాగుతుంది. మే 26న జరిగే మ్యాచ్‌లో పంజాబ్‌పై గెలిస్తే ముంబై ప్లే ఆఫ్స్‌కు చేరుతుంది. ఒకవేళ ముంబై ఆ మ్యాచ్‌లో కూడా ఓడితే లీగ్ నుంచి నిష్క్రమిస్తుంది.

కాగా, సోమవారం జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ చేతిలో ఓటమితో లక్నో సూపర్ జెయింట్స్ కూడా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్‌లో ఇదివరకే సీఎస్‌కే, రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, కేకేఆర్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించాయి.

ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించిన గుజరాత్, ఆర్సీబీ, పంజాబ్ లీగ్ దశలో తలో రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా.. ఈ మ్యాచ్‌ల్లో జయాపజయాలు టాప్-2 బెర్త్‌లను డిసైడ్ చేస్తాయి. లీగ్ మ్యాచ్‌లు పూర్తయ్యే సరికి టాప్-2 పొజిషన్స్‌లో ఉండే జట్లకు ప్లే ఆఫ్స్‌లో ఓ మ్యాచ్ ఓడినా మరో అవకాశం ఉంటుంది. మూడు, నాలుగు స్థానాల్లో నిలిచే జట్లకు ఆ అవకాశం ఉండదు. ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడే జట్టు లీగ్ నుంచి నిష్క్రమిస్తుంది.

## దిగ్వేశ్‌పై ఒక మ్యాచ్ వేటు..
# అభిషేక్‌కు 25 శాతం మ్యాచ్ ఫీజులో కోత

స్పోర్ట్స్ న్యూస్ , 20 మే (క్రాంతి న్యూస్ ): ఐపీఎల్ లో లక్నో బౌలర్ దిగ్వేశ్ రాథీ, హైదరాబాద్ సన్‌రైజర్స్ బ్యాటర్ అభిషేక్ శర్మకు.. జరిమానా పడింది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో ఆ ఇద్దరూ వాగ్వాదాని దిగారు. అభిషేక్ ఔటైన సమయంలో .. దిగ్వేశ్ తన సిగ్నేచర్ స్టయిల్ సెండాఫ్ ఇచ్చాడు. ఆ టైంలో అభిషేక్, దిగ్వేశ్ మధ్య వాగ్వాదం జరిగింది. అంపైర్లు, ఫీల్డర్లు ఆ ఇద్దర్నీ వేరు చేశారు. అయితే దిగ్వేశ్‌పై 50 శాతం మ్యాచ్ ఫీజులో కోత విధిస్తున్నట్లు ఐపీఎల్ తన ప్రకటనలో పేర్కొన్నది. ఆర్టికల్ 2.5 కింద ఈ సీజన్‌లో మూడవసారి లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు ఐపీఎల్ తెలిపింది. ఇప్పటి వరకు అతను రెండు డీమెరిట్ పాయింట్లు కూడగట్టుకున్నాడు. దీంతో అతనిపై ఒక మ్యాచ్ వేటు పడినట్లు ఆ ప్రకటనలో వెల్లడించారు. ఒక మ్యాచ్ వేటు వల్ల స్పిన్నర్ దిగ్వేశ్.. అహ్మదాబాద్‌లో మే 22వ తేదీన గుజరాత్ టైటాన్స్‌తో జరగనున్న మ్యాచ్‌కు దూరం కానున్నాడు.



ఇక సన్‌రైజర్స్ బ్యాటర్ అభిషేక్ శర్మకు మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని అతను ఉల్లంఘించాడు. ఆర్టికల్ 2.6 కింద అతను తొలిసారి లెవల్ 1 అఫెన్స్‌కు పాల్పడినట్లు ఐపీఎల్ తన ప్రకటనలో పేర్కొన్నది. అతని ఖాతాలోకి ఓ డీమెరిట్ పాయింట్ కూడా జతకూడింది. చేజింగ్ సమయంలో 8వ ఓవర్‌లో అభిషేక్ భారీ షాట్‌కు ప్రయత్నించాడు. అయితే డీప్‌లో శార్దూల్ ఆ క్యాచ్ అందుకున్నాడు. దీంతో దిగ్వేశ్ తన రెగ్యులర్ స్టయిల్‌లో సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ సమయంలో అభిషేక్, దిగ్వేశ్‌లు వాగ్వాదానికి దిగారు. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అభిషేక్ కేవలం 20 బంతుల్లో 59 రన్స్ చేసి .. హైదరాబాద్ విక్టరీలో కీలక పాత్ర పోషించాడు.

# మా వ్యూహాలు మార్చాల్సిన పనిలేదు: సీఎస్‌కే హెడ్‌కోచ్

స్పోర్ట్స్ న్యూస్ , 20 మే (క్రాంతి న్యూస్ ):తన దృష్టిలో ఎప్పటికీ అనుభవానికి పెద్ద పీట ఉంటుందని చెన్నై సూపర్ కింగ్స్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పష్టం చేశాడు. గతంలో



సీనియర్లతోనే తాము వరుసగా టైటిల్స్ గెలిచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశాడు.

కాగా ఐపీఎల్-2025 లో ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా అపవాదు మూటగట్టుకున్న సీఎస్‌కే.. పాయింట్ల పట్టికలో అట్టడుగున కొనసాగుతోంది ఇప్పటికి ఆడిన 12 మ్యాచ్‌లలో కేవలం మూడు మాత్రమే గెలిచి దారుణంగా విఫలమైంది.

సీనియర్లు విఫలం

యువ ఆటగాళ్లు ఆయుష్ మాత్రే, నూర్ అహ్మద్, డెవాల్డ్ బ్రెవిస్ లాంటివారు రాణించినా... జట్టు నమ్ముకున్న సీనియర్లు పూర్తిగా విఫలమయ్యారు. ముఖ్యంగా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌తో పాటు రాహుల్ త్రిపాఠి, విజయ్ శంకర్, దీపక్ హుడా లీగ్‌లో ఎంతో అనుభవం ఉన్నా కనీస ప్రదర్శన ఇవ్వలేదు. అయితే తమ టీమ్ వైఫల్యానికి పలు కారణాలు ఉన్నాయని కోచ్ ఫ్లెమింగ్ అన్నాడు. అయితే, ఆటగాళ్ల వయసు ఇందుకు కారణం కాదని పేర్కొన్నాడు.

అనుభవం అమూల్యమైంది

'ఆటగాళ్ల వయసు ఎంత ఎక్కువగా ఉందనేది నేను పట్టించుకోను. నా దృష్టిలో అనుభవం అమూల్యమైంది. గత కొన్నేళ్లలో మాకు అదే ఎన్నో విజయాలు అందించింది. ఈ సీజన్‌లో అది పని చేయకపోవచ్చు. ఫలితం అందరికీ నిరాశ కలిగించిన మాట వాస్తవమే కానీ వైఫల్యానికి వేర్వేరు కారణాలు ఉన్నాయి' అని ఫ్లెమింగ్ అభిప్రాయపడ్డాడు.

ఇన్నేళ్లుగా చెన్నై టీమ్ సీనియర్ల ఆటతో అనుసరిస్తున్న వ్యూహాలను ఇకపై కూడా మార్చాల్సిన అవసరం లేదని స్టీఫెన్ ఫ్లెమింగ్ అన్నాడు. 'సీనియర్లపై నమ్మకం ఉంచడంతో పాటు ప్రతిభాన్వేషణ కూడా ఈ సమయంలో ముఖ్యం. జట్టులో యువ ఆటగాళ్లు ఉండాలని అందరూ అంటున్నారు. కానీ వారందరినీ వెతికి తెచ్చుకోవాలి కదా. జట్టులో వారు సరిపోతారో లేదో చూడాలి. అనుభవజ్ఞులతో కలిపి వారిని ఆడించాలి. ఈ సీజన్‌లో కొందరు కొత్త కుర్రాళ్లు చెలరేగడం నిజమే అయినా అత్యధిక పరుగులు, అత్యధిక వికెట్ల ఆటగాళ్ల జాబితా చూస్తే ఐపీఎల్‌లో అనుభవం ఉన్నవారే కనిపిస్తారు. మాకు ఈ సీజన్ పెద్ద సవాల్‌గా నిలిచింది. ఇకపై మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటాం' అని ఫ్లెమింగ్ వివరించాడు.

# ప్యాడ్లర్లకు నిరాశ



స్పోర్ట్స్ న్యూస్ , 20 మే (క్రాంతి న్యూస్ ): టేబుల్ టెన్నిస్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో భాగంగా మూడోరోజు జరిగిన డబుల్స్ విభాగాల్లో భారత్‌కు నిరాశే ఎదురైంది. పురుషుల డబుల్స్‌లో మానవ్ టక్కర్-మనుష్ షా.. 1-3 (5-11, 9-11, 11-8, 5-11)తో దంగ్-బెనెడిక్ట్ (జర్మనీ) చేతిలో ఓటమి పాలయ్యారు.

మహిళల డబుల్స్‌లో సుతీర్థ-ఐహిక ద్వయం 0-3తో (1-11, 11-13, 7-11)తో కౌఫ్‌మన్-షన్ (జర్మనీ) చేతిలో ఓడారు. కానీ మరో డబుల్స్ పోరులో దియా-యశస్వి 3-1 (6-11, 11-6, 11-6, 11-9)తో జెంగ్ జియాన్, సెర్ లిన్ క్వియాన్ (సింగపూర్)ను ఓడించి ప్రిక్వార్టర్స్‌కు అర్హత సాధించారు. పురుషుల సింగిల్స్‌లో మనుష్ 0-4తో ఫెలిక్స్ (ఫ్రాన్స్) చేతిలో ఓడిపోయాడు.

KR TV క్రాంతి
బుధవారం 21 మే 2025
సినిమా న్యూస్
epaper.krtvnews.com



# మూడో కోణం కూడా ఉందా?

అల్లు అర్జున్ కథానాయకుడిగా... అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రఖ్యాత సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల దశలో ఉంది. చిత్రీకరణ ప్రారంభం కావడానికి ఇంకా చాలా సమయం ఉంది. ఇంతలో ఈ సినిమాకి సంబంధించి రోజుకొక కొత్త సంగతి వెలుగులోకి వస్తోంది. అందులో నిజం ఎంతో తెలియదు కానీ, ఆ సంగతులు మాత్రం సినిమాపై మరింత ఆసక్తిని, అంచనాల్ని పెంచుతున్నాయి. అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపిస్తారనే సంగతి ఇదివరకు వినిపించింది. రెండు పాత్రల్లోనే కాదు, కథానాయకుడి పాత్రలో మూడో కోణం కూడా ఉందనే సంగతి ఇటీవల వెలుగులోకి వచ్చింది. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతోపాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రూపొందుతున్న ఈ సినిమాలో ముగ్గురు కథానాయికలు సందడి చేయనున్నారు

# యంగ్ టైగర్ ఎన్టీఆర్ @42




నందమూరి నట వారసుడు, యంగ్ టైగర్ ఎన్టీఆర్ మంగళవారం తన 42వ పుట్టినరోజును జరుపుకున్నారు.. ఈ సందర్భంగా ఆయనకు పలువురు సినీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు . అయితే తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకున్న ఈ నటుడు. నందమూరి వంశంలో జన్మించి తాతగారి నట వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని నేడు టాలీవుడ్‌లో తిరుగులేని సూపర్ స్టార్‌గా ఎదిగారు. అయితే ఎన్టీఆర్ నట ప్రస్థానం చూసుకుంటే..

1983 మే 20న హైదరాబాద్‌లో జన్మించిన తారక్ చిన్న వయసు నుంచే నటనపై ఎక్కువ మక్కువ చూపారు. 1991లో తన తాతగారు దర్శకత్వం వహించిన 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' చిత్రంతో బాలనటుడిగా సినీ రంగ ప్రవేశం చేసిన జూనియర్. ఆ తర్వాత 1997లో గుణశేఖర్ దర్శకత్వంలో వచ్చిన బాల రామాయణం' చిత్రంలో రాముడి పాత్రలో నటించి బాల నటుడిగా తనదైన ముద్ర వేశారు. ఈ చిత్రం ఉత్తమ బాలల చిత్రంగా జాతీయ అవార్డును సొంతం చేసుకుంది.

2001లో వీఆర్ ప్రతాప్ దర్శకత్వంలో వచ్చిన 'నిన్ను చూడాలని' చిత్రంతో హీరోగా మారిన జూనియర్ ఎన్టీఆర్‌కు అదే ఏడాది ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'స్టూడెంట్ నెం.1' మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. 2002లో విడుదలైన 'ఆది' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించి ఆయనను మాస్ ప్రేక్షకులకు చేరువ చేసింది.

ఆ తర్వాత ఆయన కెరీర్‌లో అనేక విజయవంతమైన చిత్రాలు వచ్చాయి. 'సింహాద్రి' (2003), 'యమదొంగ' (2007), 'బృందావనం' (2010), 'బాద్షా' (2013), 'టెంపర్' (2015), 'నాన్నకు ప్రేమతో' (2016), 'జనతా గ్యారేజ్' (2016), 'అరవింద సమేత వీర రాఘవ' (2018) వంటి చిత్రాల్లో విభిన్నమైన పాత్రలు పోషించి తన నటనా ప్రతిభను చాటుకున్నారు. యాక్షన్ సన్నివేశాల్లో తనదైన శైలిని ప్రదర్శిస్తూనే, భావోద్వేగభరితమైన సన్నివేశాల్లోనూ మెప్పించారు.

ఇక 2022లో ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'ఆర్ఆర్ఆర్' చిత్రం జూనియర్ ఎన్టీఆర్ కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఈ చిత్రంలో కొమరం భీమ్ పాత్రలో ఆయన నటనకు అంతర్జాతీయంగా ప్రశంసలు లభించాయి. ప్రపంచ వేదికలపై ఆయన నటనకు గుర్తింపు రావడం తెలుగు సినిమాకు గర్వకారణం.

నేడు జూనియర్ ఎన్టీఆర్ తెలుగు చిత్ర పరిశ్రమలో ఒక తిరుగులేని సూపర్ స్టార్‌గా ఎదిగారు. తన అద్భుతమైన నటన, డ్యాన్స్ మరియు డైలాగ్ డెలివరీతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు. ఆయన రాబోయే చిత్రాలైన వార్2, డ్రాగన్ చిత్రాల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.






# షూటింగ్‌లో గాయపడ్డ రాశి ఖన్నా..

ప్రముఖ నటి రాశి ఖన్నా ఒక సినిమా షూటింగ్‌లో గాయపడినట్లు తెలుస్తుంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. షూటింగ్ జరుగుతుండగా జరిగిన ఒక ఘటనలో ఆమె ముఖానికి మరియు చేతులకు స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. ఇక గాయలకు సంబంధించి కొన్ని ఫోటోలను పోస్ట్ చేశారు. ఈ ఫొటోలలో రాశీ ముఖంపై చిన్నపాటి గీతలు మరియు చేతులపై కమిలిన గుర్తులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

"కొన్ని పాత్రలు మనల్ని అడగవు. వాటిని చేయాలంటే నీ శరీరం, నీ శ్వాస, నీకు తగిలే గాయాలు అన్నీ ఇవ్వాలి. నువ్వు ఒకసారి తుఫానులా తయారయ్యాక, ఉరుము వచ్చిన భయపడవు. త్వరలో రాబోతుందంటూ" రాశీ పోస్ట్ చేసింది. అయితే రాశీ ఎందులో నటిస్తుంది అనేది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. మరోవైపు రాశి ఖన్నా త్వరగా కోలుకోవాలని ఆమె అభిమానులు ప్రార్థిస్తున్నారు.

# నాని 'ప్యారడైజ్'లో విలన్‌గా కిల్ నటుడు



"హిట్ 3 తో సూపర్ హిట్ అందుకున్న నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది ప్యారడైజ్ . "దసరా" సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం సమకురుస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి ఇటీవల రా స్టేట్‌మెంట్ అంటూ వీడియోను విడుదల చేయగా.. ఆకట్టుకుంది. అయితే తాజాగా ఈ మూవీలో విలన్‌కు సంబంధించి తాజా అప్‌డేట్ వచ్చింది. ప్యారడైజ్‌లో విలన్‌గా బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్ నటించబోతున్నాడంటూ వార్తలు వస్తున్నాయి. కిల్ సినిమాలో రాఘవ్ జుయల్ నటన నచ్చడంతో శ్రీకాంత్ ప్యారడైజ్‌లో విలన్‌గా రాఘవ్‌ని తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'కిల్', 'కిసీ కా భాయ్ కిసీ కి జాన్' వంటి చిత్రాలతో తనకంటూ నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.



'ప్యారడైజ్' సినిమా షూటింగ్ ఇప్పటికే ప్రారంభంకాగా.. మొదటి షెడ్యూల్‌లో చిత్రంలోని ఇంట్రో సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, సుధాకర్ చెరుకూరి SLV సినిమాస్ బ్యానర్‌పై భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇదిలా ఉండగా, 'ప్యారడైజ్'లో నాని సరసన హీరోయిన్‌గా కీర్తి సురేష్ పేరు వినిపిస్తుంది. దీనికి సంబంధించి ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com